సీఎండీకీ వినతి పత్రం ఇస్తున్న నాయకులు

లాభాల్లో కార్మికులకు 40శాతం వాటా చెల్లించాలి

గోదావరిఖని, ఆగస్టు 11: సింగరేణిలో 2023-24 వార్షిక లాభాలను ప్రకటించి కార్మికులకు 40శాతం వాటా చేల్లించాలని గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం(ఐఎఫ్‌టీయూ) ప్రతినిధుల బృందం సింగరేణి సీఎండీని కోరింది. ఈ మేరకు శనివారం సాయంత్రం హైదరాబాద్‌లో సీఎండీని కలిసిన బృందం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కంపెనీలో పర్మినెంట్ కార్మికులతో సమానంగా కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని, ఈ లాభాల్లో కాంట్రాక్ట్ కార్మికులకు కూడా వాటా ఇవ్వాలన్నారు. ఏటా అక్టోబర్‌లో లాభాల వాటాను చెల్లించగా ఈ ఏడాది వార్షిక సంవత్సరం ముగిసి ఐదునెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు కంపెనీ సాధించిన లాభాలను ప్రకటించలేదని వెంటనే లాభాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ టీజీఎల్‌బీకేఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు టీ శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి ఐ కృష్ణ, ఉపాధ్యాక్షుడు ఈ నరేశ్ ఉన్నారు.

జన జాగరణను జయప్రదం చేయాలి

పెద్దపల్లి టౌన్, ఆగస్టు 11: ఈ నెల 14 న సాయంత్రం 7 నుంచి రాత్రి 12 గంటల వరకు చేపట్టనున్న జన జాగరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు కోరారు. జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద ఆదివారం జన జాగరణ కర పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ముత్యంరావు మాట్లాడారు. మోడీ మూడోసారి ప్రధానిగా అధికారం చేపట్టినప్పటి నుంచి కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నారన్నారు. కార్పొరేట్ శక్తులు, పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం దేశ స్వాతంత్ర్యాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. జన జాగరణ కార్యక్రమానికి కార్మికులు , ఉద్యోగులు, అభిమానులు కుటుంబాలతోపాటు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఇక్కడ సీఐటీయూ సహాయ కార్యదర్శులు సీపెల్లి రవీందర్, వెంకటస్వామి, తిరుపతి, మహేశ్, లక్ష్మణ్, అశోక్, వెంకటేశ్, దేవేందర్, శ్రీనివాస్, నరేశ్, కాజా, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక డంప్ సీజ్

సుల్తానాబాద్ రూరల్, ఆగస్టు 11: ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఇసుక అక్రమంగా రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి అన్నారు. మండలంలోని నీరుకుళ్ల పంపచాయతీ పరిధిలోని కోమండ్లపల్లిలో 25 ట్రాక్టర్ల ట్రిపుల ఇసుక డంప్‌ను ఆదివారం సీజ్ చేసినట్లు తహసీల్దార్ తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా నిల్వ చేశారని పేర్కొన్నారు. సీజ్ చేసిన దాదాపు 25 ట్రాక్టర్ల ఇసుకను లారీల ద్వారా తహసీల్ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు.

ఇసుక తరలిస్తే కేసులు

ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు చేస్తామని సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి అన్నారు. సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ శ్రావణ్ కుమార్ ఆదివారం మాట్లాడారు. మండలంలోని మానేరు పరీవాహక ప్రాంతాల నుంచి ట్రాక్టర్లతో ఇసుక అక్రమంగా తరలించి, నిల్వచేసి హైదరాబాద్ తదితర ప్రాంతాలకు లారీల్లో రవాణా చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇసుక అక్రమంగా తరలిస్తూ పట్టుబడితే ట్రాక్టర్ యాజమానితో పాటు సహకరించిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.

ప్రధాన కార్యదర్శిగా దేవి రమణ

దేవి రమణ

ధర్మారం,ఆగస్టు11: నందిమేడారం గ్రామానికి చెందిన దేవి రమణ సీనియర్స్ వాలీబాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అసోసియేన్ ఎన్నికలు నిర్వహించారు. రమణ జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఎన్నిక కాగా క్రీడాకారులు అభినందించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE
★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

రాష్ట్రస్థాయి పోటీల్లో బాలికల సత్తా

జూలపల్లి, ఆగస్టు 11 : జూలపల్లి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు కోడూరి దీప్తి, చొప్పరి సురక్షత రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో సత్తా చాటారు. మంచిర్యాలలో ఆదివారం నిర్వహించిన కుంగ్ ఫూ ఛాం పియన్ షిప్-2024 పోటీల్లో అం డర్-12 విభాగంలో దీప్తి బంగారు, సురక్షత వెండి పతకం సొంతం చేసుకున్నది. నిర్వాహకులు బండారి సంతోష్, వెంకటేశ్ విజేతలకు ప్రశంసా పత్రాలు, పతకాలు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం సరస్వతి, పీడీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

అధిక వర్షాలతో మిర్చి రైతుల ఇబ్బందులు

- వానలతో కుళ్లిపోతున్న మిరుపనార్లు
- పెట్టుబడులతో సతమతమౌతున్న రైతులు

ముత్తారం, ఆగస్టు 11: జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో మిర్చి రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. అధిక వానలతో మిరపనార్లు కుళ్లిపోతున్నాయని రైతుఅఉ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా గతేడాది మిర్చి సాగు సుమారుగా 720 ఎకరాల్లో సాగుచేయగా ఈ సంవత్సరం సుమారు వెయ్యి ఎకరాలు సాగుచేస్తున్నట్లు ఉద్యానవన అధికారులు చెబుతున్నారు. మండలాల వారీగా ముత్తారం 290, కమాన్ పూర్ 20, మంథని 180, జూలపల్లి 20, ఓదెల 90, పెద్దపల్లి 150, కాల్వ శ్రీరాంపూర్ 170, సుల్తానాబాద్ 25, అంతర్గాం 35, పాలకుర్తి 25 ఎకరాల్లో సాగుకు సిద్ధిమైనట్లు అధికారులు చెబుతున్నారు. జులై మొదటి వారం ఉండి ఆగస్టు మొదటి వారం వరకు మిర్చి విత్తనాలు విత్తడం జరగుతుంది. ఇప్పటికే 60 శాతం రైతులు మిర్చి గింజలు పెట్టడం జరిగింది. కానీ మిర్చి గింజలు పెట్టిన నుండి సుమారు 16 రోజుల నుంచి వర్షాలు ఏకధాటిగా పడడంతో మిర్చినారులో నీరు నిలిచి నారు కుళ్లిపోతుందని రైతులు తెలుపుతున్నారు. ఒక ఎకరం మిర్చితోట పెట్టడానికి 100 గ్రాముల నుంచి 200 గ్రాముల మిర్చి గింజలు అవసరం పడుతాయి. 100 గ్రాముల మిర్చిగింజలు కొనాలంటే సుమారు 4000 నుండి 10000 వరకు ధర పలుకుతుంది. ఇప్పటికే రైతులు 6000 నుండి 10000 వరకు పెట్టుబడి పెట్టారు. ఇప్పుడు ఈ వర్షాలు పడడంతో నారుమల్లు చనిపోతే మళ్ళి పెట్టుబడి పెట్టే పరిస్థితి ఎర్పాడుతుందని రైతులు అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 2 నుండి 5 గుంటల వరకు మిరుపనార్లు పెట్టుకోవడానికి సబ్సిడిపై ఫాలీహౌజ్‌ల ఎర్పాటుకు కృషిచేయాలని రైతులు కోరుతున్నారు.

ముత్తారంలో ఓ రైతు నీరు నిల్వకుండా ఎత్తుగా చేసిన నారుమడి

నాలుగెకరాలకు మిర్చి గింజలు పోసిన

నేను నాలుగు ఎకరాలకు మిర్చిగింజలు విత్తిన, విత్తనం విత్తిన నుంచి ఎడతెరిపి లేకుండా వానలు పడుతున్నయ్. నాలుగెకరాలకు సుమారు 70 రూ. వేలు పెట్టుబడి పెట్టి మిర్చిగింజలు నాటిన. ఈ వర్షాలతో నారులో నీరు నిలిచి నారు చనిపోతుంది. మళ్లీ పెట్టుబడి పెట్టి గింజలు విత్తాలంటే ఖర్చుతో కూడుకున్న పని. మిర్చి రైతులను గుర్తించి సబ్సిడీపై మిర్చి విత్తనాలు, కూరగాయ విత్తనాలు వేసుకోవడానికి పాలీహౌస్‌లు కేటాయించాలి. అలా అయితే రైతుకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు.

అల్లం దేవేందర్ ముత్తారం రైతు

యాజమాన్య పద్ధతులతో మిర్చినార్లకు మేలు

యాజమాన్య పద్ధతులతో మిర్చినార్లు ఆరోగ్యంగా పెరుగుతాయి. గింజలు విత్తేటప్పుడు నారుమడిని ఎత్తుగా దిబ్బల రూపంలో చేసుకుంటే ఎన్ని వానలు పడినా నీరు నిల్వదు. కొందరు రైతులు చుట్టూ మట్టితో కట్టలు పోసి మధ్యలో గింజలు పెడుతరు. ఇలా చేస్తే వానలకు నారు కుళ్లిపోతుంది. ఇలా ఉన్నట్లైతే మురుగు నీరు వెళ్లేందుకు కాలువలు తీయాలి. లేకుంటే ప్రో ట్రేస్‌లో విత్తనాలు నాటుకోవాలి. దీంతో మొక్క కూడా ఆరోగ్యం పెరుగుతుంది. ఈ వర్షాలకు కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా మ్యాంకోజెబ్ పొడిమందును స్ప్రే చేయాలి.

జె. శ్రీకాంత్,ఉద్యానవన అధికారి, ముత్తారం

ధర్మారం శీతల చెరువుకు జలకళ

ధర్మారం మండల కేంద్రంలోని శీతల చెరువు జలకళ ను సంతరించుకుంది.గత వేసవిలో ఈ చెరువు పూర్తిగా ఎండి పోయింది.కనీసం ఊరి పశువుల దప్పిక తీర్చలేని దయనీయ స్థితిలో ఈ చెరువు ఉండేది.ఈ క్రమంలో ఈ వానా కాలంలో కురిసిన వర్షాలతో వరద వచ్చి చేరింది. ముఖ్యంగా గత జూలై నెలలో కురిసిన భారీ వర్షాలతో సమీప గుట్టలు, కొత్తపల్లి,బొమ్మారెడ్డిపల్లి పరిసర గ్రామాల నుంచి వచ్చిన వరదతో చెరువు నిండింది. దీంతో ఈ చెరువు జలకళ ను సంతరించుకుంది. చెరువు నిండడంతో ఆయకట్టు రైతులు సాగుకు సన్నద్ధవుతున్నారు.చెరువు కిం ద ఉన్న పారకం భూముల్లో రైతులు వరి నార్లు పోస్తున్నారు. కాగా ఈ చెరువు నిండటంతో రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది. గుట్టల మధ్య ఈ చెరువు ఉండటం వలన చూపరులను ఎంతగానో ఆకర్శిస్తుంది.

-ధర్మారం,ఆగస్టు11

తేలుకుంటలో ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఆత్మీయ సమ్మేళనం

జూలపల్లి, ఆగస్టు 11 : వారంతా చిన్నప్పుడూ ఒకేచోట కలిసి మెలిసి చదువుకున్నారు. పదో తరగతి పూర్తి అయిన తర్వాత ఉన్నత చదువుల కోసం కొంతమంది, జీవితంలో స్థిరపడడానికి మరికొంత మంది ఎక్కడెక్కడికోపోయారు.30 ఏండ్ల తర్వాత తాము చదువుకున్న సర్కార్ బడిలో కలుసుకున్నారు. ఆనాటి పూర్వ విద్యార్థులు తేలుకుంటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1993-1994 మధ్య కాలంలో పదో తరగతి చదువుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులు వైకుంఠం, మల్లారెడ్డి, తిరుపతయ్య, రంగస్వామికి పాదాభివందనం చేసి గురు భక్తిని చాటుకున్నారు. వారికి పూల మాలలు వేసి, శాలువాలు కప్పి సన్మానించారు. పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుని రోజంతా ఉల్లాసంగా గడిపారు. కాగా తోటి బాల్యమిత్రుడు జూలపల్లి మాజీ జడ్పీటీసీ సభ్యుడు బొద్దుల లక్ష్మణ్‌కు శాలువాలు కప్పి, జ్ఞాపిక అందజేసి జీవితంలో మరింత ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.

ఉద్యమంలో భాగస్వాములు కావాలి

జూలపల్లి, ఆగస్టు 11 : స్టేట్ హైవే సాధన కోసం చేపట్టనున్న సంతకాల సేకరణ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని 'స్టేట్ హైవే సాధన సమితి' కన్వీనర్ మారం తిరుపతియాదవ్ పిలుపునిచ్చారు. పార్టీలకతీతంగా ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 14 నుంచి మండల వ్యాప్తంగా సంతకాల సేకరణ ప్రారంభిస్తామని తెలిపారు. గ్రామాల్లో గోడ రాతలతో విస్తృత ప్రచారం చేపట్టి ప్రజలను చైతన్యవంతం చేశామని చెప్పారు. కాళేశ్వరం నుంచి మంథని, పెద్దపల్లి నుంచి జూలపల్లి మండల కేంద్రం మీదుగా చొప్పదండి, రామడుగు, గంగాధర, వేములవాడ, కామారెడ్డి దాకా స్టేట్ హైవే నిర్మించాలని డిమాండ్ చేశారు. స్టేట్ హైవే నిర్మించినట్లయితే ఈ మార్గం ద్వారా దూర భారం తగ్గి గ్రామీణ ప్రాంతాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. సంతకాల సేకరణ పూర్తయిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సమర్పించి స్టేట్ హైవే ఆవశ్యకతను వివరిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే అన్ని వర్గాలను కూడగట్టుకుని దశల వారీగా ఉద్యమాలు చేపడతామన్నారు.

బాధ్యతల స్వీకరణ

ముత్తారం, ఆగస్టు 11: ముత్తారం ఎస్సైగా గోపతి నరేష్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై మధుసూదన్ రావు మంచిర్యాల సీసీఎస్‌కు బదిలీపై వెళ్లారు. బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్సైకి పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

రామగిరి, ఆగస్టు 11: రామగిరి ఎస్ఐగా చంద్రకుమార్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలో గంజాయి, గుడుంబా తదితర అసాంఘిక కార్యకలాపాలను పూర్తి స్థాయిలో అరికట్టాలంటే ప్రజల సహకారం అవసరమన్నారు.

ఖనిలో సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలి

- అధికారులు బాధ్యతా యుతంగా పని చేయాలి
- స్వచ్ఛంద సంఘాల ఐక్య వేదిక ప్రతినిధుల డిమాండ్

కోల్‌సిటీ, ఆగస్టు 11: రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో నిరుద్యోగులు, విద్యార్థులకు దోహద పడే సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని స్వచ్ఛంద సంఘాల ఐక్య వేదిక ప్రతినిధులు కోరారు.ఈ మేరకు ఆదివారం గోదావరిఖని మార్కండేయ కాలనీలో సమావేశం అయ్యారు. సింగరేణి, ఎన్టీపీసీ లాంటి భారీ పరిశ్రమలకు నిలయంగా ఉన్న రామగుండంలో ఉద్యోగుల పిల్లలు చదువు పూర్తయ్యాక ఉద్యోగాల అన్వేషణ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారని పేర్కొన్నారు. ఇతర నగరాలకు వెళ్లి వివిధ కోచింగ్ సెంటర్లలో చేరి అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రామగుండంలో ఒక సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రామగుండం నగర పాలక సంస్థ అధికారుల బాధ్యతా రాహిత్యం వల్ల 50 డివిజన్లలో అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు నిత్యం అనుభవిస్తున్నారనీ, ప్రజాప్రతినిధులు తమకేమి పట్టనట్టు ఉండటంతో కార్పొరేషన్ అస్తవ్యస్థంగా తయారైందన్నారు. వీటన్నింటి పరిష్కారం కోసం స్వచ్ఛంద సంఘాల ఐక్య వేదికగా తాము ముందుండి పోరాడాలని నిశ్చయించుకున్నట్లు తెలిపారు. సమావేశంలో ఐక్య వేదిక అధ్యక్షులు మంచికట్ల దయాకర్, గోలివాడ చంద్రకళ, మద్దెల దినేశ్, రమేశ్, నసీమా, శ్రీదేవి, శిరీష, సుజాత, సరిత, మందల రమాదేవి పాల్గొన్నారు.

మృతుని కుటంబానికి పరామర్శ

కాల్వశ్రీరాంపూర్, ఆగస్టు11: మండలంలోని గంగారానికి మేడి నరేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్ ఆదివారం పరామర్శించి, బియ్యం అందజేశారు. ఇక్కడ నాయకులు మేడి అశోక్‌గౌడ్, కనుకయ్య,రాజవీరు, రాజయ్య ఉన్నారు

పాలన గాలికొదిలిన కాంగ్రెస్

కాల్వశ్రీరాంపూర్, ఆగస్టు11: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను గాలికొదిలి, కేవలం మాయ మాటలతో కాలం వెల్లదీస్తుందని బీజేపి మండల శాఖ అధ్యక్షుడు చిలువేరు సంపత్ ఆదివారం పత్రికా ప్రకటనలో ఆరోపించారు. రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న మధ్యతరగతి పరిశ్రమలను ఏర్పాటు చేసుకున్న వారికి ప్రభుత్వం ఇవ్వాల్సిన రూ.3300 కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 8నెలలు గడుస్తున్నా కొత్త రేషన్‌కార్డుల మంజూరు చేయడం లేదని విమర్శించారు.

బీరన్న దేవాలయ నిర్మాణానికి భూమి పూజ

ఓదెల, ఆగస్టు11: మండలంలోని అబ్బిడిపల్లెలో బీరన్న దేవాలయ నిర్మాణానికి కుర్మ సంఘం నాయకులు ఆదివారం భూమిపూజ చేశారు. ఆలయ నిర్మాణానికి గుంట భూమిని దానంగా ఇచ్చిన జింకిరి రవీందర్‌ను కుల సంఘం సభ్యులు, ఆయా పార్టీల నాయకులు సత్కరించారు. ఇక్కడ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మూల ప్రేమ్‌సాగర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు దాసరి ఉష, మాజీ సర్పంచులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్,గూడెం మాజీ సర్పంచ్ గోవిందుల ఎల్లస్వామి, అబ్బిడిపల్లె మాజీ సర్పంచ్ ఒజ్జె శ్రీనివాస్, తండా మాజీ సర్పంచ్ వస్త్రం నాయక్, నాయకులు కుమారస్వామి, నాగరాజ్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

అన్ని బ్యాంకులు బీమా వర్తింపజేయాలి

గోదావరిఖని, ఆగస్టు 11: సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ప్రవేశపెట్టిన రూ. 30లక్షల బీమా సౌకర్యాన్ని అన్ని బ్యాంకులకు వర్తింప జేయాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి అక్బర్ అలీ కోరారు. ఆదివారం భాస్కర్‌రావు భవన్‌లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ బీమాకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో బ్యాంకు ఖాతా ఉండాలని, యాజమాన్యం పేర్కొనడం సరికాదన్నారు. అన్ని బ్యాంకులకు బీమా వసతి కల్పించాలన్నారు. చాలీచాలని వేతనంతో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలను చెల్లించాలన్నారు. మెడికల్ పరీక్షల పేరుతో కార్మికులను వేధింపులకు గురిచేయడం సరికాదన్నారు. ఇక్కడ ఏఐటీయూసీ నాయకులు ఎంఏ గౌస్, ప్రజా సంఘాల నాయకులు కందుకూరి రాజారత్నం, మద్దెల దినేశ్, ప్రభాకర్, తదితరులు ఉన్నారు.

రక్షణ చర్యలు లేకుండా బొగ్గు ఉత్పత్తి సరికాదు

గోదావరిఖని, ఆగస్టు 11: సింగరేణిలో రక్షణ చర్యలు చేపట్టకుండా యాజమాన్యం బొగ్గు ఉత్పత్తి చేయాలని ఆదేశాలు జారి చేయడం సరైంది కాదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆదనపు ప్రధానకార్యదర్శి మిర్యాల రంగయ్య అన్నారు. ఆదివారం ఓసీపీ 5లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో గత మూడేళ్లుగా రక్షణపై యాజమాన్యం సమావేశం నిర్వహించకపోవడం వలన కార్మికులు పలు సమస్యలను ఎదర్కొంటున్నట్లు తెలిపారు. ఓసీపీ 5లో నడిచే మిషనరీ కాలం చెల్లిందని, తరుచూ మరమ్మతులతో ఆపరేటర్లు బ్రేక్‌డౌన్‌తో అనేక ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. పాత వాటి స్థానంలో కొత్త మిషనరీ తెప్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానిక కృషి చేయనున్నట్లు హామీ ఇచ్చారు. గుర్రం ప్రభుదాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు ఆరెల్లి పోషం, మాదన మహేశ్, గండిప్రసాద్, చంద తిరుపతి, రాయుడు, శ్రీనివాస్, రాజిరెడ్డి, సోమనర్సయ్య, భక్తి శ్రీనివాస్ ఉన్నారు.

ఆపదలో షీటీమ్‌ను సంప్రదించాలి

జ్యోతినగర్(రామగుండం), ఆగస్టు 11: మహిళల భద్రత కోసమే షీటీమ్‌లు పని చేస్తున్నాయని, మహిళలు, విద్యార్థినులకు ఆపద వచ్చినప్పుడు వెంటనే 6303923700 షీ టీమ్ వాట్సాప్ నంబర్‌లో సంప్రదించాలని పెద్దపల్లి షీటీమ్ ఇన్‌చార్జి ఏఎస్ఐ మల్లన్న, సభ్యులు సూచించారు. రామగుండం పట్టణంలోని ఎస్సీ సాంఘిక, సంక్షేమం గురుకులం పాఠశాలలో ఆదివారం షీటీమ్, సైబర్‌క్రైమ్, యాంటీ డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆపద సమయాల్లో విద్యార్థినులకు షీటీమ్ అండగా ఉండి, పూర్తి భద్రత కల్పిస్తుందని భరోసా కల్పించారు. ఎక్కడ వేధింపుకు గురైనా షీటీమ్‌కు సమాచారం అందించాలన్నారు. మహిళలపై వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రతి రోజు బస్టాండ్, జనసమీకరణ ప్రాంతాలు, పాఠశాలల వద్ద షీటీమ్ నిరంతరం గస్తీ ఉంటుందన్నారు. అలాగే సైబర్‌క్రైమ్ ఆన్‌లైన్ మోసాలపై జాగ్రత్తలను వివరించారు. ఇక్కడ షీటీమ్ సభ్యులు సురేష్, స్నేహలత, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

ఉదారాత చాటుకున్న వాకర్స్ అసోసియేషన్

పెద్దపల్లి టౌన్, ఆగస్టు 11: పెద్దపల్లి పట్టణంలోని శాంతినగర్ కాలనీకి చెందిన రామగిరి నర్సింగం అనారోగ్యంతో మృతి చెందాడు. నర్సింగం వాకర్స్ అసోసియేషన్‌లో రూ. 20 వేలు అప్పుగా తీసుకున్నాడు. అసోసియేషన్ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అప్పు మాఫీ చేయడంతో పాటు ఖర్చులకు గాను రూ. 5 వేలు అందజేసి ఉదారతను చాటుకున్నారు. నర్సింగం మృతితో ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాన్ని ఆదుకోవాలనే తలంపుతో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అందరూ కలికట్టుగా ఒక కుటుంబాన్ని ఆదుకున్నారు. ఇక్కడ వెంకటేశ్వర్‌రావు, లైశెట్టి భిక్షపతి, సంపత్రెడ్డి, జైపాల్‌రెడ్డి, వేముల రాజమౌళి, కొట్టే లక్ష్మయ్య, దేశకుల వెంకటేశం, మల్లేశం ఉన్నారు.

లారీ ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు

జ్యోతినగర్, ఆగస్టు 11: రామగుండం బీ పవర్‌హౌజ్ రాజీవ్ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎన్టీపీసీ కృష్ణనగర్‌కు చెందిన బాపిరెడ్డి అనే ఎన్టీపీసీ బూడిద కాంట్రాక్టర్‌ను లారీ ఢికొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. రామగుండం మీదుగా ఎన్టీపీసీకి తన ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో బీ పవర్‌హౌజ్ వద్ద వెనుకాల నుంచి గుర్తు తెలియని లారీ ఢీకొంది. దీంతో తల, చేయికి తీవ్ర గాయలయ్యాయి. సమాచారం అందుకున్న ఎన్టీపీసీ పోలీసులు గాయపడిన బాపిరెడ్డిని గోదావరిఖని ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం వైద్యులు కరీంనగర్ దవాఖానకు తరలించారు.

పరామర్శ

పెద్దపల్లి టౌన్, ఆగస్టు11: పట్టణంలోని సుభాష్‌నగర్‌కు చెందిన తోట మహేశ్ తల్లి మృతి చెందగా ఆ కుటుంబాన్ని టీఎస్‌టీఎస్ మాజీ చైర్మన్ చిరుమిల్ల రాకేశ్ ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా రాకేశ్ మాట్లాడుతూ తన మహేశ్ చిన్న నాటి మిత్రుడు కావడంతో కుటుంబానికి ఉన్న చనువుతో తలిల్ల మరణించిందని తెలియగానే ఇక్కడి వచ్చినట్లు తెలిపారు. తాను నేను పుట్టిన నుండి అందరితో కలిసి ఉన్నానని సుభాష్‌నగర్‌లో ఎవ్వరి ఏలాంటి సమస్య వచ్చిన అండగా ఉంటానని తెలిపారుఉ. చిన్నప్పుడు మహేశ్ కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

లారీ ఢీకొని ఇద్దరు మెహందీ ఆర్టిస్టులు మృతి

దేవాదత్ నాయక్(ఫైల్)

సత్యేంద్రనాయక్ (ఫైల్)

ఫర్టిలైజర్‌సిటీ, ఆగస్టు 11: పెళ్లి వేడుకలకు మెహిందీ వేసే ఇద్దరు యువకులు శనివారం అర్ధరాత్రి గంగానగర్ ఏరియా రాజీవ్ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ ఢీకొని ఉత్తరప్రదేశ్‌లోని అలీఘడ్‌కు చెందిన మెహందీ ఆర్టిస్టులు దేవాదత్ నాయక్(28), సత్యేంద్ర నాయక్(19) మృతి చెందారు. గోదావరిఖని వన్‌టౌన్‌సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మృతులు ఉత్తరప్రదేశ్ నివాసులు. మంచిర్యాలలోని సీఎంఆర్ షాపింగ్‌మాల్‌లో మెహిందీ ఆర్టిస్టులుగా పని చేస్తున్నారు. శనివారం యైటింక్లయిన్‌కాలనీలో ఓ వివాహ వేడుకలో మెహిందీ వేసిన అనంతరం బైక్ పై మంచిర్యాల్‌కు తిరుగు ప్రయాణంలో గోదావరిఖనిలోని జీఎంకాలనీ, గంగానగర్ రోడ్‌లో కంట్రైనర్ లారీ వేగంగా ఎదురుగా వీరి ద్విచక్రవాహనంను ఢీకొంది. దీంతో తీవ్రంగా గాయపడి అక్కడక్కడే మృతిచెందారు. సీఎంఆర్ షాపింగ్ మాల్ మేనేజర్ సృజన్ ఫిర్యాదు మేరకు సీఐ కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేపట్టార